

పైలెట్.. దూకుడు!

రోహిత్‌రెడ్డి..ఈ పేరు వింటే..తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో గుర్తు పట్టని వారు ఉండరంటే అతిశయోక్తికాదు. 10లో▸



మెనూ ప్రకారం అల్పాహారం

మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం అందించాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అన్నారు. 10లో▸



ఎమ్మెల్యేలకు నిరసన సెగ

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు నిరసనసెగ తగిలింది. యాచారంలో కిషన్‌రెడ్డి, పరిగిలో మహేశ్‌రెడ్డి వాహనాలను అడ్డుకున్నారు. 10లో▸



వికారాబాద్ రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్ చిత్రంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్



వికారాబాద్ రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన జనం

డిసెంబర్ 4నుంచి కొత్త పథకాలు

బీఆర్‌ఎస్ స్కీమ్‌ల పార్టీ.. కాంగ్రెస్ స్కాంల పార్టీ

- కరెంటు కావాలో.. కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఏడాదిలోపు వికారాబాద్‌కు 'పాలమూరు' నీళ్లు తెస్తాం
- ఆనంద్ బంగారంలాంటి మనిషి
- ఆయన్ను మళ్లీ గెలిపించండి
- వికారాబాద్, మర్పల్లి రోడ్ షోలలో మంత్రి కేటీఆర్

వికారాబాద్/మర్పల్లి: ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అఖండ విజయం సాధిస్తుందని, కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, డిసెంబర్ 4వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త పథకాలు అమలవుతాయని ఆ మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌తో కలిసి వికారాబాద్, మర్పల్లి రోడ్‌షోల్లో పాల్గొని ప్రసంగించారు. బీఆర్‌ఎస్ స్కీమ్‌ల పార్టీ.. కాంగ్రెస్ స్కాంల పార్టీ అని అన్నారు. కరెంటు కావాలో కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామని, అలాగే రూ.5 లక్షల బీమా, కోడళ్లకు రూ. 3వేల పింఛను, రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించారు. రూ. రెండు వేలు ఉన్న పింఛన్‌ను రూ. 5వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. ఏడాదిలోపు వికారాబాద్‌కు పాలమూరు ఎత్తిపోతల పథకం నీళ్లు తెస్తామని తెలిపారు. మాయదారి కరోనా, ఈ కాంగ్రెసోళ్లు అడ్డు పడకపోతే ఇప్పటికే జిల్లాకు సాగునీరు, తాగునీరు ఇచ్చేవారని పేర్కొన్నారు. ఆనంద్ బంగారంలాంటి మనిషని, చదువుకున్నోడని, ఆయన్ను రెండోసారి ఎమ్మెల్యేగా, కేసీఆర్‌ను సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. వికారాబాద్ ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. తొమ్మిదేళ్లకు ముందు వికారాబాద్ ఎట్లుండే..? ఇప్పుడెట్లయ్యింది అనేది ఆలోచించాలన్నారు. వికారాబాద్‌లో రూ.96 కోట్లతో బ్రిడ్జి నిర్మించామని, వందల సార్లు ఆ బ్రిడ్జి పైనే తిరిగిన కాంగ్రెస్ మాజీ మంత్రులకు సోయి లేదా ? అని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో రూ. 250 కోట్లతో మెడికల్ కాలేజీ, రూ.15 కోట్లతో ఆయుష్ ఆస్పత్రి, డిగ్రీ, ఇంటర్ కళాశాలలు మంజూరు చేశామన్నారు. జిల్లాకు నర్సింగ్ కాలేజీ ఇచ్చిన ఘనత మాదేనని తెలిపారు. వికారాబాద్‌ను కొత్త జిల్లాగా ఏర్పాటు చేయటంతో పాటు కలెక్టర్ కార్యాలయం నిర్మించామని తెలిపారు. తండాలను జీపీలుగా, అలాగే కొత్త మండలాలను ఏర్పాటు చేశామన్నారు. వికారాబాద్ మున్సిపాలిటీకి రూ.60 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇక్కడి ప్రజలు తెలివైన వారని, అభివృద్ధిని చూసి ఓటేస్తారని అన్నారు. వికారాబాద్‌కు జూనియర్ కళాశాల కూడా మంజూరు చేయని ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని మళ్లీ నెత్తిన పెట్టుకుంటారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. వ్యవసాయానికి నాణ్యమైన కరంటు కావాలంటే రైతులు కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడొక కాంగ్రెస్ మాజీ మంత్రి ఉన్నాడు.. ఆయన కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్‌ఎస్‌లోకి వస్తానని అంటున్నాడంట.. బంగారంలాంటి ఆనంద్ ఉండగా ఆయన మానకెందుకు.. ఆనంద్‌నే గెలిపించి అసెంబ్లీకి పంపాలని ప్రజలను కోరారు. వికారాబాద్ ఈవీఎంలో కారు గుర్తు మొదటి స్థానంలో ఉంటుందని,ప్రతి ఒక్కరూ ఆ గుర్తుపైనే గుద్ది ఆనంద్‌ను బంపర్ మెజారిటీతో గెలిపించాలన్నారు. మర్పల్లిలో బస్టాండ్ నిర్మిస్తామని కేటీఆర్ ప్రకటించారు. రోడ్డు డివైడర్ పనుల కోసం రూ.12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా పనులు ప్రారంభించలేకపో యామని తెలిపారు. గెలిచిన వెంటనే పనులు చేపడతామని ప్రకటించారు.

కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి

అనంతరం మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రం, కొత్త జిల్లాల్లో కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని తెలిపారు. మరోసారి కేసీఆర్‌ను సీఎంగా, ఆనంద్‌ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. వికారాబాద్ అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడా లేని వికారాబాద్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. వికారాబాద్‌లో డయాలసిస్ సెంటర్, ఆయుష్ ఆస్పత్రి, 50 పడకల ఐసీయూ ఆస్పత్రిని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి వికారాబాద్‌లోనే ఉంటూ ప్రజలకు సేవ చేశానని పేర్కొన్నారు. మరో సారి ఓటుతో ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

న్యూస్‌రీల్

వాహన తనిఖీల్లో రూ.8.40 లక్షలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న నగదును చూపుతున్న ఎస్‌ఐ అరవింద్‌కుమార్

యాలాల: మండలంలోని లక్ష్మీనారాయణపూర్ చెక్‌పోస్టు వద్ద గురువారం యాలాల పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఓ కారులో తరలిస్తున్న రూ.8.40లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్‌ఐ అరవింద్‌కుమార్ తెలిపారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సంతోష్



సతీష్‌రెడ్డి నుంచి నియామకపత్రం అందుకుంటున్న సంతోష్

తాండూరు: యువజన కాంగ్రెస్ తాండూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా కావలి సంతోష్‌కుమార్ నియమితులయ్యారు. గురువారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీష్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డికి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.

పట్టు రైతులను ఆదుకోవాలి

సంఘం జిల్లా అధ్యక్షుడు శక్రునాయక్



సమావేశంలో మాట్లాడుతున్న శుక్రునాయక్ తదితరులు

తలకొండపల్లి: పట్టుపురుగుల పెంపకందారులకు తగిన ప్రోత్సాహం ఇచ్చి ఆదుకోవాలని పట్టు రైతుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శుక్రునాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని కోరింతకుంట తండాలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గత 4 సంవత్సరాలుగా పట్టు షెడ్లకు రావాల్సిన ప్రోత్సాహకం రావడం లేదని.. వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే కిలో పట్టుగూళ్లకు రూ.600 మద్దతు ధర అందించాలని కోరారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో పట్టుగూళ్లు అమ్మిన రోజునే రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్నారని.. తెలంగాణలోని హైదరాబాద్ తిరుమలగిరి మార్కెట్‌లో ఆ విధంగా డబ్బులు జమకావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర, కర్ణాటక మాదిరిగానే తెలంగాణాలోనూ అమ్మిన రోజునే డబ్బుల జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సబ్సిడీపై డ్రిప్పులను అందజేయాలని కోరారు. ప్రభుత్వ పరంగా పట్టు షెడ్లకు సబ్సిడీ అందించాలని కోరారు. తిరుమలగిరి మార్కెట్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసి నూతన అధికారులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో పట్టు రైతులు.. మల్లేశ్, నరేష్, యాదగిరి, వినోద్, దస్రు, జంగయ్య, శంకర్, దేవ్యా, గోవింద్, ప్రకాశ్, నర్సింహ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇక ప్రచార హోరు

పూర్తిస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లనున్న అభ్యర్థులు



- ప్రచారానికి మిగిలింది 12 రోజులే..
- కొందరు అభ్యర్థులకు తిరుగు'పాట్లు'
- కొనసాగుతున్న బుజ్జగింపులు
- గెలుపే ధ్యేయంగా పార్టీల వ్యూహాలు
- బరిలో 61మంది అభ్యర్థులు

వికారాబాద్: ఇక కౌంట్‌డౌన్ మొదలైంది. గెలుపే ధ్యేయంగా పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. తమ వాణిని ప్రజల ముందు వినిపించడానికి కేవలం 12 రోజులు మాత్రమే సమయం మిగిలి ఉంది. ఎన్నికల్లో ప్రధాన ఘట్టాలైన టికెట్ల కేటాయింపు, నామినేషన్ల పర్వం, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలు ముగియడంతో అభ్యర్థులు ఇక నుంచి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమవుతున్నారు. ప్రస్తుతం పల్లెబాట పట్టారు. ప్రచారానికి 12 రోజులే మిగిలి ఉండటంతో ప్రచారం హోరెత్తించనున్నారు. ఓటు వేటలో ముందుండాలని ప్రచార రథాలను పరుగులు పెట్టిస్తున్నారు. ఇప్పటివరకు అనుసరించినవ్యూహాలను మార్చి ఈ మిగిలిన సమయాన్ని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. వికారాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్, కొడంగల్, పరిగిలో కాంగ్రెస్ అభ్యర్థులు రేవంత్‌రెడ్డి, టీ రామ్మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థులు పీ నరేందర్‌రెడ్డి, కే మహేశ్‌రెడ్డి, తాండూరు బీఆర్‌ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

ఒక్కొక్కరిది ఒక్కో వ్యూహం

ప్రచారం హోరెత్తటంతో ఒక్కో పార్టీ, ఒక్కో అభ్యర్థి ఒక్కో వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రధానంగా అధికార పార్టీ అభ్యర్థులు తాము ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూనే తాజా మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీలపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థులకు ఏ మాత్రం తీసిపోకుండా కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తున్నారు. తెలంగాణ ఇచ్చింది తామేనని, మాతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యేల అవినీతిని, ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. రెండు పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అయితే బీజేపీ మాత్రం ప్రచారంలో ఇంకా వెనుకబడే ఉంది. ఆ పార్టీ ప్రచార రథాలు రోడ్లపై కనిపిస్తున్నాయే తప్ప అభ్యర్థులే పెద్దగా కనిపించటంలేదు.

ఇంకా అంటీ ముట్టనట్లుగానే..

జిల్లాలో వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాలు ఉన్నాయి. కోడ్ అమల్లోకి వచ్చేనాటికి అధికార పార్టీలో తీవ్ర అసమ్మతి కనిపించింది. చాలా మంది ఇపట్పికే పక్క పార్టీల్లోకి వెళ్లిపోయారు. కొందరు పార్టీలో కొనసాగుతున్నా ఎమ్మెల్యేలతో అంటీ ముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. తాండూరులో కాంగ్రెస్ అభ్యర్థి కొత్త వ్యక్తి కావడంతో మొదట కొంత అసమ్మతి కనిపించింది. ప్రస్తుతం అక్కడక్కడ మినహా అసమ్మతి సద్దుమణిగింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముఖ్యనేతలు కలుగజేసుకుని బుజ్జగింపులు ముమ్మరం చేశారు. కొందరిని ప్యాకేజీలతో ప్రసన్నం చేసుకుంటుండగా మరికొందరికి భవిష్యత్‌లో పదవుల ఆశ చూపి పార్టీలోకి తిరిగి చేర్చుకుంటున్నారు. వికారాబాద్‌లో ఎంపీ రంజిత్‌రెడ్డి రంగంలోకి దిగి అన్నీ తానై వ్యవహరిస్తూ ఎమ్మెల్యే ఆనంద్ గెలుపుకోసం కృషి చేస్తున్నారు. తాండూరులో బీఆర్‌ఎస్‌లో ఇంకా లుకలుకలు తగ్గడంలేదు. ఇప్పటికే మంత్రి మహేందర్‌రెడ్డి వర్గం నేతల్లో మెజార్టీ నాయకులు అధికార పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు.



వరి మద్దతు ధర కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, అధికారులు

ధాన్యం కొనుగోలుకు సిద్ధంకండి

- కేంద్రాల వద్ద రైతులకు వసతులు కల్పించాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ అర్బన్: వరి ధాన్యం కొనుగోలుకు అధికారులు సిద్ధంగా ఉండాలని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సీ నారాయణరెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వరి పంట మద్దతు ధరపై రూపొందించిన వాల్‌పోస్టర్‌ను సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. క్వింటాలు ఏ గ్రేడ్ ధాన్యానికి ప్రభుత్వం రూ.2,203 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. సాధారణ రకానికి రూ.2,183 చెల్లించనున్నట్లు వివరించారు. రైతులు బాగా ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రైసు మిల్లుల వద్ద కూలీలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అవసరం మేరకు గన్నీ బ్యాగులు, కాంటాలు, తేమశాతం తెలిపే యంత్రాలు, టార్పాలిన్లను సిద్ధంగా చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, షామియానాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనలకు లోబడి ధాన్యం సేకరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి గోపాల్, పౌరసరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, జిల్లా మేనేజర్ అలివేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీతో యువతకు ఉద్యోగాలు

- రోడ్ షోలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని సత్కరిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

యాచారం: ప్రపంచస్థాయి కంపెనీలతో యాచారం మండలం భవిష్యత్‌లో ఎంతో పేరు సాధిస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కుర్మిద్ద, తాడిపర్తి, నానక్‌నగర్, నక్కర్తమేడిపల్లి, మల్కీజ్‌గూడ తదితర గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోల్లో ఆయన మాట్లాడారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి గ్రామీణ ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేశాను.. రూ. వందలాది కోట్ల నిధులతో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు, కాలనీల్లో సీసీ రోడ్లు వేయించాను. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తున్నామన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటుతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. టీఎస్ఐఐసీ నిధులతో ఫార్మాసిటీకి భూములిచ్చిన గ్రామాల్లోని కాలనీల్లో సీసీరోడ్లు వేయించినట్లు తెలిపారు. ఫార్మాసిటీలో అక్రమాలకు పాల్పడిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని అన్నారు.

మైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

తాడిపర్తి గ్రామంలోని అటవీ ప్రాంతంలో ఉన్న తాటికుంట మైసమ్మ దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మైసమ్మ తల్లి దీవెనలతోనే మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాన్నన్నారు. కొత్తపల్లిలో బొక్కల కంపెనీ వల్ల ప్రజలు ఇబ్బంది పడుతుంటే వెంటనే అసెంబ్లీలో మాట్లాడి ఆ కంపెనీని మూసేయించినట్లు తెలిపారు. రూ.5 కోట్ల నిధులతో కొత్తపల్లి–కొత్తపల్లి తండా, కొత్తపల్లి–కిషన్‌పల్లి గ్రామాల మీదుగా బీటీ రోడ్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు అజయ్ నాయక్, దీపక్ మిశ్రా



జిల్లా ఎన్నికల అధికారులతో సమావేశమైన అజయ్ నాయక్, దీపక్ మిశ్రా

వికారాబాద్ అర్బన్: పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్ల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు అజయ్ వి.నాయక్(ఐఏఎస్), దీపక్ మిశ్రా(ఐపీఎస్) ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్ల పరిశీలనకు గురువారం వారు వికారాబాద్‌కు వచ్చారు. కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి వారికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అజయ్ నాయక్, దీపక్ మిశ్రా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ, ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లపై ఆరా తీశారు. కేంద్రాల్లోకి సెల్ ఫోన్లను అనుమతించరాదని ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, విజయ్ కుమారి, శ్రీనివాసరావు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పీ సీఓ జానకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చికిత్స పొందుతూ యువకుడు మృతి


సురేందర్‌గౌడ్ (ఫైల్)

మోమిన్‌పేట: చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మోమిన్‌పేటలో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఎస్‌ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధి చీమల్‌దరి గ్రామానికి చెందిన సురేందర్‌గౌడ్ (25) ఈ నెల 14న కడుపు నొప్పి భరించలేక, ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు సేవించాడు. అనంతరం తన ద్విచక్రవాహనంపై పొలానికి వెళ్లి, తమ్ముడికి ఫోన్ ద్వారా పురుగు మందు తాగినట్లు సమాచారం ఇచ్చాడు. దీంతో బాధితున్ని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి మేనమామ సంగమేశ్వర్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

డివైడర్‌ను ఢీకొన్న బైక్, ఒకరు మృతి


శ్రీశైలం(ఫైల్)

పరిగి: బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన పట్టణ కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. దోమ మండలం గూడూర్ గ్రామానికి చెందిన వడ్డె శ్రీశైలం(28), వడ్డె అరవింద్ స్వగ్రామానికి వెళ్తుండగా.. పట్టణ కేంద్రంలో వీరు నడుపుతున్న బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో శ్రీశైలం తలకు తీవ్ర గాయాలు కాగా.. అరవింద్‌కు కాలు విరిగింది. స్థానికులు కొందరు బాధితులను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే శ్రీశైలం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అరవింద్‌కు మెరుగైన వైద్యం కోసం నగరానికి తరలించారు. మృతుడికి భార్య మానస, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతుడి తల్లి జంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పైలెట్.. దూకుడు!

పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి దూకుడు పెంచారు. ఎమ్మెల్యేగా తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్‌పై పట్టు సాధించి, తనదైన శైలిలో రెండోసారి విజయం వైపు పరుగులు తీస్తున్నారు. నాయకులు ఎవరున్నా.. లేకున్నా.. చేసిన అభివృద్ధి పనులు, నమ్ముకున్న ప్రజలు అండగా ఉన్నారంటూ.. ప్రజా ఆశీర్వాద సభలతో జెట్‌స్పీడ్‌లో దూసుకుపోతున్నారు.

- సభలు, సమావేశాలతో బిజీబిజీ
- అభివృద్ధే గెలిపిస్తుందంటూ రోహిత్‌రెడ్డి ధీమా
- గులాబీలో చేరి, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన నేత
- ఎమ్మెల్యేలకు ఎర కేసుతో జాతీయ స్థాయిలో పెరిగిన గ్రాఫ్


రోడ్‌షోలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు: పైలెట్ (పంజుగుల) రోహిత్‌రెడ్డి.. ఈ పేరు వింటే.. తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో గుర్తు పట్టని వారు ఉండరంటే అతిశయోక్తికాదు. రోహిత్‌రెడ్డి స్వగ్రామం తాండూరు నియోజకవర్గం ఇందర్‌చెడ్. 2009లో రాజకీయాలపై ఆసక్తితో తాండూరు అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగారు. అప్పటి ఎన్నికల్లో కేవలం 270 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఓడిన చోటే గెలవాలన్న కసితో ఉన్న రోహిత్.. నాటి నుంచి తాండూరులో పట్టుకోసం కుస్తీ చేశారు. సామాజిక కార్యక్రమాలు చేస్తూ.. ప్రజలకు దగ్గరయ్యారు. 2014లో టీఆర్‌ఎస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డారు. అయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా ప్రజల మధ్యే ఉన్నారు. 2018లో కాంగ్రెస్‌లో చేరి, ఆ పార్టీ నుంచి టికెట్ దక్కించుకున్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో పట్నం మహేందర్‌రెడ్డిపై విజయం సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. కాంగ్రెస్‌లో ఉంటే తాండూరు అభివృద్ధి సాధ్యం కాదని భావించిన ఆయన.. అధికార బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో టికెట్ కోసం మంత్రి పట్నంతో పైలెట్ పోటీ పడ్డారు. అయితే సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఉండటంతో తాండూరు సీటు రోహిత్‌ను వరించింది.

తక్కువ సమయంలో ఎక్కువ ప్రగతి

తాండూరు అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తీవ్రంగా శ్రమించారు. సొంత పార్టీలోనే అవరోధాలు ఎదురైనా.. వాటన్నింటిని అధిగమించి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక తొలి ఏడాది మొత్తం ఎన్నికలతోనే సమయం గడిచింది. తర్వాత రెండేళ్ల పాటు కొవిడ్ లాక్‌డౌన్ కారణంగా అభివృద్ధి జరగలేదు. మిగతా రెండేళ్ల వ్యవధిలో నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో రూ.1,672కోట్ల నిధులను తీసుకువచ్చి ఔరా అనిపించారు. ఒకేసారి ఎస్‌డీఎఫ్ నిధులు రూ.135 కోట్లను నియోజకవర్గానికి మంజూరు చేయించారు. దీంతో తాండూరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకు రూ1 కోటి చొప్పున రూ.36కోట్లతో అభివృద్ధి చేయించారు. నియోజకవర్గంలోని ప్రతి జీపీకి రూ.50 లక్షల చొప్పున నిధులు కేటాయించి, 147 గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించారు.

ఆత్మీయ పలకరింపు..

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా గెలిపించాలని రోహిత్‌రెడ్డి ఓటర్లకు ఫోన్ చేస్తున్నారు. ఒక్క ఓటుకోసమే కాకుండా.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారు. అక్కా ఇంటిస్థలం వచ్చిందా? చెల్లీ షాదీముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కు, అయ్యా రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్ అందిందా అంటూ లబ్ధిదారులను పలకరిస్తున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన వద్దకు రావాలని సూచిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు

బీసీ సంఘం నేతలు


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ నేతలు

తాండూరు టౌన్: బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ యుగంధర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన స్థానిక గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఇచ్చి, బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించి బీసీలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్‌కే మద్దతు తెలుపుతున్నామని, బీఆర్‌ఎస్‌కు అండగా నిలుస్తున్న సంఘం నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను నమ్మరాదని, జాతీయ కులగణన చేపడతానని చెప్పిన బీజేపీ హామీని తుంగలో తొక్కిందని, రాజకీయంగా బీసీలను అణచి వేసిందని ఆరోపించారు. బీసీ సంక్షేమం కోసం డిక్లరేషన్‌ను ప్రకటించిన కాంగ్రెస్‌ను ఆదరించి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయాలని చెప్పారు. సమావేశంలో సంఘం నాయకులు ప్రభాకర్ గౌడ్, బాల్‌రెడ్డి, వేణుగోపాల్, రాకేష్, నీరజ, రత్నమాల, మధులత, సౌజన్య, గాజుల మాధవి, సోఫియా తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం అల్పాహారం

జిల్లా విద్యాధికారి రేణుకా దేవి


విద్యార్థులతో అల్పాహారం తింటున్న డీఈఓ

మోమిన్‌పేట: పట్టిక ప్రకారం విద్యార్థులకు అల్పాహారం అందించాలని జిల్లా విద్యాధికారి రేణుకా దేవి అన్నారు. గురువారం మండల కేంద్రం చంద్రాయన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో సీఎం అల్పాహారం పథకం ప్రారంభించారు. రాష్ట్రంలోని మూడు పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఈ పథకానికి చుట్టామని, అందులో భాగంగానే.. ఇక్కడ ప్రారంభించినట్లు ఆమె వెల్లడించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఇడ్లీ సాంబారును వడ్డించారు. విద్యార్థులతో పాటు డీఈఓ బ్రేక్‌ఫాస్ట్ తీసుకున్నారు. అనంతరం మాట్లాడారు. మెనూ ప్రకారం ప్రతిరోజు ఉదయం అల్పాహారం వడ్డించాలని, అందుకు అయ్యే ఖర్చును ఎప్పటికప్పుడు ఎస్టిమేషన్ వేయాలని ప్రధానోపాధ్యాయుడు రమేష్‌కుమార్‌ను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించనున్నట్లు డీఈఓ పేర్కొన్నారు.

‘పట్నాన్ని’ గెలిచిన వీరులు

- 16 సార్లు ఎన్నికలు.. 10 మంది ప్రాతినిథ్యం
- హాట్రిక్ సాధించిన లక్ష్మీనర్సయ్య
- చరిత్రను మంచిరెడ్డి తిరగస్తారా?



ఇబ్రహీంపట్నంలో విజేతలు వీరే..

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ
1952 (ద్విసభ్య)	ఎంబీగౌతమ్	కాంగ్రెస్
1952 (ద్విసభ్య)	పాపిరెడ్డి	పీడీఎఫ్
1957	ఎంఎన్ లక్ష్మీ నర్సయ్య	కాంగ్రెస్
1962	ఎంఎన్ లక్ష్మీ నర్సయ్య	కాంగ్రెస్
1967	ఎంఎన్ లక్ష్మీ నర్సయ్య	కాంగ్రెస్
1972	ఎస్.అనంతరెడ్డి	కాంగ్రెస్
1978	సుమిత్రాదేవి	కాంగ్రెస్
1981	ఏజీ కృష్ణ	కాంగ్రెస్
1983	ఏజీ కృష్ణ	కాంగ్రెస్
1985	కె.సత్యనారయణ	టీడీపీ
1989	కొండిగారి రాములు	సీపీఎం
1994	కొండిగారి రాములు	సీపీఎం
1999	కొండ్రు పుష్పలీల	టీడీపీ
2004	మస్కు నర్సింహా	సీపీఎం
2009	మంచిరెడ్డి కిషన్ రెడ్డి	టీడీపీ
2014	మంచిరెడ్డి కిషన్‌రెడ్డి	టీడీపీ
2018	మంచిరెడ్డి కిషన్‌రెడ్డి	టీఆర్‌ఎస్

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం పేరు వింటేనే తెలంగాణ సాయుధ పోరాటం గుర్తుకు వస్తుంది. అందుకే ఈ గడ్డను పోరాటాల గడ్డగా కీర్తిస్తుంటారు. ఈ నియోజకవర్గానికి మరో చరిత్ర కూడా ఉంది. ఇక్కడి నుంచి శాసనసభకు పోటీ చేసి, హ్యాట్రిక్ సాధించిన అభ్యర్థులు కూడా ఉన్నారు. పట్నం బరితో నిలిచి ముచ్చటగా మూడు దఫాలు విజయం సాధించిన బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి.. నాలుగోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన గెలిస్తే మరో చరిత్రను లిఖించడం ఖాయం.

ద్విసభ్య నియోజకవర్గం..

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం 1952లో ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 16 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇక్కడి నుంచి 10 మంది ప్రజాప్రతినిధులు ప్రాతినిథ్యం వహించారు. మొదటి సారి ద్విసభ్య నియోజకవర్గంగా ఉండేది. ఓటర్లు ఇద్దరు ఎమ్మెల్యేలను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ నుంచి ఎంబీ గౌతమ్, పీడీఎఫ్ నుంచి పాపిరెడ్డిని గెలిపించారు. ఆరంభం నుంచి 1983 వరకు కాంగ్రెస్‌కు పట్నం కంచుకోటగా ఉంది. అయితే 1983లో ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ హవా కొనసాగింది. ఇలాంటి సమయంలో కూడా పట్నం ఓటర్లు హస్తం పార్టీకే పట్టం కట్టారు. అయితే అనూహ్యంగా ఆ పార్టీకి 1985 ఎన్నికల్లో చెక్ పెట్టారు. 1999లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కొండ్రు పుష్పలీల ఎమ్మెల్యేగా గెలిచి.. ఎన్టీఆర్ కేబినెట్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు.

హ్యాట్రిక్ వీరులు వీరే..

1957, 1962, 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మూడు సార్లు లక్ష్మీనర్సయ్య విజయం సాధించారు. 2009, 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా.., 2018లో టీఆర్‌ఎస్ అభ్యర్థిగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హ్యాట్రిక్ సాధించారు. మహేశ్వరం, కందుకూరు, యాచారం, మంచాల మండలాలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉండేవి. 2009లో నియోజకవర్గాల పునర్విభజన తరువాత ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, యాచారం, మంచాల, మండలాలతో అసెంబ్లీ స్థానం ఏర్పాటైంది. హయత్‌నగర్ మండలాన్ని విభజించి కొత్తగా అబ్దుల్లాపూర్‌మెట్‌ను ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల, తుర్కయంజాల్, పెద్దంబర్‌పేట్‌లను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేశారు.

గులాబీ శ్రేణుల జోష్



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ చేపట్టిన రోడ్‌షో జనసంద్రంగా మారింది. గురువారం మర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి గులాబీ దండుతో పాటు ప్రజలు, అభిమానులు కదం తొక్కారు. సాయంత్రం 4.40గంటలకు స్థానిక గ్యాస్ గోదాం వద్ద కేటీఆర్ హెలిపాడ్ దిగగా.. ఆయనకు స్వాగతం పలికేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు పోటీపడ్డారు. పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం కేటీఆర్ జిందాబాద్ అంటూ కేరింతలు కొట్టారు. – మర్పల్లి

‘హస్తా’న్ని నమ్మితే ఆగమైతం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు: ఆరు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిందేమీ లేదని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన పలువురు నాయకులతో కలిసి కొత్తూరు మండలం పెంజర్ల, కొడిచర్ల, కొడిచర్లతండా, ఎస్‌బీపల్లి, సిద్ధాపూర్ గ్రామాల్లో పర్యటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌ను నమ్మితే ప్రజలు ఆగమైతారని పేర్కొన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాతే తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంట్ కోత లేదని చెప్పారు. అదే కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఉంటే వార్త అయ్యేదని ఎద్దేవా చేశారు. తాగునీటి గొడవలు జరిగేవని, ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇక విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని, అన్ని వర్గాల ప్రజలకు అనేకానేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే పార్టీకి అండగా ఉంటాయని, అవే మరోసారి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టబెడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీలత, నాయకులు నారాయణరెడ్డి, మాజీ జెడ్పీవైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, మంజులరెడ్డి, రాంబాల్‌నాయక్, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, దామోదర్‌రెడ్డి, రాజు, జైపాల్, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంచిరెడ్డి విజయానికి కృషి


రాంరెడ్డికి గులాబీ కండువా కప్పుతున్న మంత్రి కేటీఆర్

ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం టికెట్ ఆశించి భంగపడిన దండెం రాంరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గురువారం గులాబీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు ఆ పార్టీ నాయకులు రాహుల్, మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఎస్ శ్రీను, సత్యనారాయణ ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఇబ్రహీంపట్నం బరిలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా దండెం నామినేషన్ వేసి ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే.

గుర్తించని ‘హస్తం’

20 సంవత్సరాలుగా పార్టీకి అనేక సేవలు చేశానని, అయినా కాంగ్రెస్ గుర్తించలేదని దండెం వాపోయారు. ఇబ్రహీంపట్నం టికెట్ ఇస్తానని నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్‌ఎస్ తన సేవలను గుర్తించి పార్టీలోకి ఆహ్వానించిందని, మంత్రి కేటీఆర్ తనకిచ్చిన హామీతో ఆ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. మంచిరెడ్డి విజయానికి పాటుపడతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు దెబ్బ..

గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు క్యామ మల్లేశ్ బీఆర్‌ఎస్ పార్టీలో చేరి కిషన్‌రెడ్డి గెలుపునకు కారకుడయ్యారు. ఇప్పుడు ఇదే నియోజకవర్గానికి చెందిన దండెం రాంరెడ్డి.. కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇప్పుడు కూడా మంచిరెడ్డే బరిలో ఉన్నారు. ఆయన గెలుపునకు దండెం చేరిక ఎంతవరకు ప్రభావితం చేస్తుందో వేచిచూడాలి.

Format C-1

(for candidate to publish in News Papers, TV)

Declaration about Criminal Cases

(As per the Judgement dated 25th September 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs, Union of India & Anr).

Name and address of Candidate: **GADDAM PRASAD KUMAR**

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **Legislative Assembly of Telangana State**

*Name of Constituency: **55-Vikarabad (SC)**

I, **GADDAM PRASAD KUMAR**, (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Before Special Judicial Magistrate of first class for Excise, Hyderabad	CC No. 281/2022 Dt. 12.03.2019	Examination	Under Section 188 of IPC, Alleged Disobedience to order Duly Promalgated by Public Servant

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of the Court& date(s) of Order(s)	Description of office(s) & punishment imposed	Maximum punishment imposed
	-NIL-	-NIL-	-NIL-

GADDAM PRASAD KUMAR, 55-Vikarabad (SC)

ఎమ్మెల్యేలకు నిరసన సెగ


పరిగి: పూడూరులో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని అడ్డుకున్న గిరిజనులు


యాచారం: ఎమ్మెల్యే మంచిరెడ్డిని అడ్డుకున్న భూ బాధితులు

- మంచిరెడ్డి, మహేశ్‌రెడ్డిని అడ్డుకున్న ప్రజలు
- హామీలు నెరవేర్చలేదని మండిపాటు

పరిగి/యాచారం: బీఆర్‌ఎస్ ప్రచారంలో ఎమ్మెల్యేలకు నిరసన సెగ తగిలింది. యాచారంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, పరిగిలో కొప్పుల మహేశ్‌రెడ్డి వాహనాలను ప్రజలు అడ్డుకున్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎందుకు వచ్చారని మండిపడ్డారు. కుర్మిద్దలో ప్రచారానికి వెళ్లిన కిషన్‌రెడ్డిపై ఫార్మాసిటీ బాధితులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫార్మా పేరుతో తమ భూములు లాక్కున్నారని, ఇవ్వని వారి భూములను ధరణి రికార్డుల నుంచి తొలగించి, టీఎస్‌ఐఐసీ పేరున మార్చారని వాపోయారు. దీంతో తాము మూడేళ్లుగా రైతుబంధు, రైతుబీమా, బ్యాంకు రుణాలకు నోచుకోవడం లేదన్నారు. పరిస్థితి అదుపుతప్పేలా ఉండటంతో పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు.

రోడ్డు వేయకుండా ఎందుకొచ్చావ్?

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే తమ గ్రామానికి ఎందుకు వచ్చావని పూడూరు మండలం మైసమ్మగడ్డతండా ప్రజలు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిని నిలదీశారు. తమ గ్రామంలో ప్రచారం చేయడం అవసరం లేదని తేల్చిచెప్పారు. గతంలో రోడ్డు వేయమని.. నీ దగ్గరికి వస్తే ప్రభుత్వ పథకాలు వదులుకుంటే వేస్తామని చెప్పావు.. మరి ఇప్పుడెందుకు వచ్చావు అని మండిపడ్డారు. ఐదేళ్లయినా తమ గ్రామానికి ఒక్క పథకం కూడా అందలేదని అసహనం వ్యక్తంచేశారు. ఇండ్లు ఇయ్యలే.. రోడ్డు వేయలేదని మహిళలు విరుచుకుపడ్డారు. ఈ దృశ్యాలను వీడియో తీస్తున్న స్థానిక యువకులను ఎమ్మెల్యే గన్‌మెన్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకులు అడ్డుకున్నారు. దోమ మండలంలోనూ మహేశ్‌రెడ్డి ప్రచారానికి నిరసనకారులు అడ్డు తగిలారు. పూడూరు మండల పరిధిలోని మిట్టకంకల్‌లో ఎమ్మెల్యే సంబంధీకులను ప్రచారం చేయనీయలేదు.

రోహిత్ గెలిచే వరకూ చొక్కా, చెప్పులు ధరించ

సర్పంచ్ మిత్రునాయక్


చొక్కా, పాదరక్షలు లేకుండా తిరుగుతున్న సర్పంచ్

యాలాల: తాండూరు అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన రోహిత్‌రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచే వరకు ఒంటిపై చొక్కా, కాళ్లకు చెప్పులు ధరించబోనని బషీర్‌మియాతండా సర్పంచ్ మిత్రునాయక్ ప్రతిన బూనారు. రసూల్‌పూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ మేరకు ప్రతిజ్ఞ చేసి.. పాదయాత్రగా మండలంలోని రోజుకో ఆలయాన్ని సందర్శిస్తున్నారు. ప్రతి పంచాయతీకి రూ.50 లక్షల ప్రత్యేక నిధులతో భారీగా సీసీరోడ్ల నిర్మాణాలు జరిగాయని, మరోమారు ఎమ్మెల్యేగా రోహిత్‌రెడ్డి గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.